

పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన అంగన్‌వాడీల నిరసన దీక్షలో ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్ మహ్మద్

అంగన్‌వాడీల నిరసన

విజయవంతం

- ప్రభుత్వాలకు దడపుట్టించేలా నిరసనదీక్ష
- రెండు రోజులుగా దీక్షా శిబిరంలోనే అంగన్‌వాడీలు
- ముగిసిన 36 గంటల నిరసన దీక్ష
- సిపిఎంతోపాటు సిఐటియు, ప్రజాసంఘాల మద్దతు



36 గంటల నిరసన దీక్షలో పాల్గొన్న జిల్లాలోని అంగన్‌వాడీలు, ఆయాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన 36 గంటల నిరసన దీక్ష పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దడపుట్టించేలా ఈ నిరసన కార్యక్రమం సాగింది. వేలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు పిడికిలి బిగించి ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. రెండురోజుల పాటు నిర్వహించిన ఈ నిరసనలో సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ వద్ద ప్రారంభం అయిన నిరసన దీక్ష మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. సోమవారం రాత్రి కూడా అంగన్‌వాడీలు దీక్షా శిబిరంలోనే నిద్రించారు. పిల్లలతో సహా అక్కడే నిద్రించి వారి నిరసనను తెలియజేశారు. జిల్లా అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రారంభం అయిన 36 గంటల నిరసన దీక్ష మంగళవారం సాయంత్రం ముగిసింది. సిఐటియు ఆధ్వర్యంలో పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద రెండవ రోజూ నిరసనను కొనసాగించారు. జిల్లా నలమూలల నుంచి పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా కన్వీనర్ దిల్షాద్, జిల్లా నాయకులు ఎం.ఇంతియాజ్, జిఎల్ నరసింహులు, రైతు సంఘం నాయకులు బడా సుబ్బిరెడ్డి, రామకష్ణ, సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నూర్ మహమ్మద్ మాట్లాడుతూ ఐసిడిఎస్ వ్యవస్థను అంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంకణం కట్టుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన విద్యావిధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను ప్రైవేటు పరం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. దీనికి అడ్డుచెప్పాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వారికి వంతపాడడం దుర్మార్గంగా ఉందన్నారు. అర్థంలేని యాపులతో అంగన్వాడీలను వేధిస్తున్నారన్నారు. తెలంగాణ కన్నా వెయ్యి రూపాయల అదనంగా జీతం ఇస్తానని ఇచ్చిన హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తవుతున్నా దానిని నిలబెట్టుకోలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శి బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ యాపుల పేరుతో అంగన్వాడీలను వేధించే చర్యలను ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి అధికారంలోకి రాకమునకు ఒక మాట, ఇప్పుడు మరో మాట మాట్లాడడం సరికాదన్నారు. ఇలాంటి ప్రభుత్వాల మొద్దునిద్రను తొలగించిచేందుకు అంగన్‌వాడీలు మరింత ఐక్యపోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి, అధ్యక్షురాలు మాబునీషా, కోశాధికారి శ్రీదేవి, కదిరి రంగమ్మ, మడకశిర ఉష, ధర్మవరం చంద్రకళ, హిందూపురం శోభతోపాటు జిల్లా నలుమూల నుంచి వచ్చిన వేలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజలపై విద్యుత్ భారాలు వద్దు : సిపిఎం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రజలపై విద్యుత్ బారాలు మోపొద్దని సిపిఎం నాయకులు విద్యుత్ అధికారులను కోరారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ సమీపంలోని సబ్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్.బాషా, సిపిఎం పట్టణ కార్యదర్శి నామాల నాగార్జున, నాగేంద్ర సిఐటియు ఆదినారాయణ విద్యుత్ అధికారులను కలిసి మాట్లాడారు. విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజల నడ్డివిరుగుతోందన్నారు. ధర్మవరంలో చేనేత, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలపై మూడు కిలోవాట్స్ పేరుతో అదనంగా 6250 రూపాయలు వసూలు చేయడం సరైనది కాదన్నారు. గతంలో ఉన్న విధంగా 1కెడబ్ల్యూకు రూ.1800 ప్రకారం బిల్లులు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలన్నారు. దీనిపై విద్యుత్ అధికారులు స్పందిస్తూ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

సమస్యను పరిష్కరిస్తాం

వైసిపి పురం ఇన్‌ఛార్జి దీపిక



ధనలక్ష్మి రోడ్డు వాసులతో మాట్లాడుతున్న దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో నెలకున్న సమస్యను త్వరతగితిన పరిష్కరిస్తామని వైసిపి నియోజక వర్గ సమన్వయ కర్త దీపిక వేణురెడ్డి ఆ ప్రాంత వాసులకు హామీ ఇచ్చారు. ధనలక్ష్మి రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలను మున్సిపల్ అధికారులు ఇటీవల తొలగించారు. ఇక్కడ నూతన రోడ్డు నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేయడంతో పాటు భూమి పూజా చేసి పనులు ప్రారంభించారు. అయితే పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాక పోవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దీపిక వేణురెడ్డి మంగళవారం అక్కడికి వెళ్లి వారి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్‌ను అక్కడికి పిలిచించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పనులు ప్రారంభించి, పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగేంద్ర బాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

'పురం' జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-హిందూపురం



శస్త్ర చికిత్సపై వివరాలను వెల్లడిస్తున్న వైద్యులు

సుమారు 90 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలికి అరుదైన శస్త్ర చికిత్సను హిందూపురం జిల్లా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు జిల్లా అసుపత్రిలో మెడికల్ సుపరిటెండెంట్ రోహిల్ కుమార్, శస్త్ర చికిత్స వైద్య నిపుణులు శివ ప్రసాద్ నాయక్‌లు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పట్టణంలోని అనాథశరణాలయంలో ఉంటున్న సుమారు 90 సంవత్సరాల వయస్సుల గల హనుమక్క గత నెల 15వ తేదీన ఎడమ చేయి పెరిఫెరల్ వ్యాస్కులార్ (రక్త నాళలలో రక్తం సరఫరా నిలచిపోవడం) వ్యాధితో బాధ పడుతూ ఆసుపత్రికి వచ్చింది. అన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమెను అసుపత్రిలో అడ్మిట్ చేసుకుని అదే నెల 17వ తేదీన మోచేయి పైభాగం వరకు శస్త్ర చికిత్స ద్వారా తొలగించారు. వయస్సు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆమెకు శస్త్ర చికిత్స చేయించేందుకు మొదట అందరూ అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రముఖ అనస్థీషియా డాక్టర్ క్రిష్ణసాగర్ ధైర్యం చేసి మత్తు మందు ఇవ్వాడానికి ముందుకు వచ్చారు. తరువాత వైద్యులు విజయవంతంగా ఆమెకు శస్త్ర చికిత్సను చేశారు. శస్త్ర చికిత్స సమయంలో సిబ్బంది రాజు, శీను, నిర్మల వైద్యులకు సహకారం అందించారు. గత 23 రోజులుగా ఆమెను ఆసుపత్రిలోనే ఉంచుకుని పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందించారు. ప్రస్తుతం ఆమె కోలుకున్నారు. 90 ఏళ్ల వృద్ధురాలికి అరుదైన శస్త్ర చికిత్స చేయడం, అది విజయవంతం కావడంపై వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఆర్ఎంఒ రుక్మిణమ్మ, జనరల్ సర్జన్ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-హిందూపురం



సచివాలయాలను పరిశీలన చేస్తున్న కమిషనర్ ప్రమోద్ కుమార్

పురపాలక సంఘం వ్యాప్తంగా బుధవారం నుంచి పలు సచివాలయాల పరిధిలో ప్రారంభం అవుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వార్డు వాలంటీర్లకు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సూచించారు. మంగళవారం పట్టణంలో వివిధ సచివాలయాలను పరిశీలన చేసి జగన్న సురక్ష ఏర్పాట్లపై అక్కడి సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వార్డు సెక్రటరీలు వాలంటీర్లను సమన్వయం చేసుకుని జగనన్న సురక్షను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈలు, ఎఈలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఎవరి దత్తపుత్రుడో ఎమ్మెల్యే చెప్పాలి

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరి దత్తపుత్రుడో స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సమాధానం చెప్పాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ డిమాండ్ చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి సోమవారం చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మంగళవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గతంలో రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి జగన్ దత్త పుత్రుడు అని అన్నారన్నారు. ఆమె మాటల్ని బట్టి దత్త పుత్రుడు ఎవరో ముందుగా ఆమె వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సిద్దా రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఏనాడు వాలంటీర్ల పై నోరెత్తి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. వాలంటీర్ల వ్యవస్థలోని కొందరు వాలంటీర్ల పనితీరును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నిస్తే ఎమ్మెల్యే సిద్ధారెడ్డి చంద్రబాబు నాయుడు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ అంటూ విమర్శలు చేయడం తగదన్నారు. కరోనా సమయంలో ప్రతిపక్ష బాధ్యతగల నాయకులుగా టిడిపి ఆధ్వర్యంలో వైద్యులకు పిపిఇ కిట్లు అందజేస్తే ఓర్వలేని స్థానిక ప్రజా ప్రతినిధి నేషనల్ ఆక్ట్ కింద కేసు నమోదు చేయించాలని పోలీసుల చేత నోటీసులు అందజేయాలని చూశారని విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు వేయకపోతే పథకాలు అందవని ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందినట్లే వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని వైసిపి చూస్తోందని అన్నారు. నేరాల గురించి మాట్లాడే ప్రజాప్రతినిధి కదిరిలో కొనుగోలు చేసిన గొడ్డలి గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పై అనాలోచితంగా మాట్లాడితే అంతకు పదింతలు మాట్లాడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో అమెరికన్ ఫుట్‌బాల్ ప్లేయర్ సందడి

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండల కేంద్రంలోని గో గ్రీన్ గ్రౌండ్ లో ప్రముఖ అమెరికన్ ఇంటర్నేషనల్ ఫుడ్ బాల్ ప్లేయర్ మార్క్ మంగళవారం సందడి చేశారు. ఐదు ఏళ్లుగా గోగ్రీన్ బాలాజీ ఆధ్వర్యంలో ఫుట్ బాల్ లో జాతీయ స్థాయిలో చిలమత్తూరు గో గ్రీన్ ఆటగాళ్లు రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ ప్లేయర్లు సైతం గో గ్రీన్ గ్రౌండ్‌ని సందర్శిస్తూ ఆటగాళ్లను, కోచ్‌ను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంగా ఇక్కడికి వచ్చిన మార్క్ మాట్లాడుతూ ఆర్డీటీ సహకారంతో చిలమత్తూరు ఫుట్‌బాల్ అసోసియేషన్, గోగ్రీన్ సంయుక్తంగా చిన్నారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆర్డీటీ కో ఆర్డినేటర్ కిశోర్, దుర్గ, ఎస్ఐ శ్రీనివాసులు మార్క్‌ను సన్మానించారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - కదిరి టౌన్

పేద విద్యార్థి విద్యాభివృద్ధికి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరి ప్రసాద్ ఆర్థికసాయం అందించారు. తనకల్లు మండలానికి చెందిన నిరుపేద విద్యార్థులు మార్కాపురం గ్లోబల్ కాలేజీలో చదువుతుండటంతో వారి ఫీజుల కోసం తన వంతు చేయూతను అందించారు. హేమ,జశ్వంత్‌ల విద్యాభివృద్ధికి రూ. 25వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, ఏసు రత్నం, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆర్థికసాయం అందజేస్తున్న బత్తల హరి

అంగన్వాడీల పోరాటాలకు అండగా ఉంటాం

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం రెండు రోజులపాటు నిర్వహించిన అంగన్వాడి కార్యకర్తల పోరాటాలకు అండగా ఉంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన దీక్ష శిబిరానికి మంగళవారం అతని అనుచరులతో చేరుకొని వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీర్చాలన్నారు. ఈ ప్రభుత్వానికి మాటలు చెప్పడమే తప్ప చేతలు చేయడం చేత కాదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కొద్దిసేపు అంగన్వాడీల వద్ద కూర్చుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామాంజనేయులు, దయ్యాల ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల దీక్షలో కూర్చొన్న పల్లె రఘునాథరెడ్డి

వాలంటీర్ వ్యవస్థలోని లోపాలు చెప్పాం

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్ల వ్యవస్థను కించపరచలేదని, ఆ వ్యవస్థలోని లోపాలు మాత్రమే ఎత్తి చూపారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని వాలంటీర్లు కుటుంబ డేటాను తీసుకొని దుర్వినియోగం చేస్తున్నారని మాత్రమే పవన్ కళ్యాణ్ తెలిపారని గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ మాటలను వక్రీకరిస్తున్నారని అన్నారు. బహిరంగ సభలో మహిళలకు మద్దతుగా మాట్లాడారని చెప్పారు. ప్రతి వ్యవస్థలోనూ తప్పులు ఉంటాయని వాలంటీర్ వ్యవస్థలో కూడా తప్పులు జరుగుతున్నాయని ప్రజలకు తెలియజేశారని అన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు తగలబెట్టడం హేయమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని వాలంటీర్లు గమనించాలని కోరారు.

గ్రామ, వార్డు సచివాలయాల సర్వీస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా మహబూబ్ బాషా

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎపి గ్రామ, వార్డు సచివాలయాల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన షేక్ మహబూబ్‌బాషా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గుంటూరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీని ఎంపిక చేశారు. ధర్మవరం సచివాలయ ఉద్యోగి షేక్ మహబూబ్‌బాషాను రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపిక చేశారు. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులకు మహబూబ్‌బాషా కృతజ్ఞతలు తెలిపారు. వార్డు, గ్రామ సచివాలయాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈసందర్భంగా ఆయన అన్నారు.

సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

పుట్టపర్తి రూరల్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై శ్రీ సత్యసాయి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాంబశివ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన అన్ని వెల్ఫేర్ బోర్డు ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తూ 1214 జీవోను జారీ చేసి సంక్షేమ పథకాల అమలు నిలుపుదల చేయడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ పథకాలకు దారి మళ్లించిన 1150 కోట్ల రూపాయల నిధులను వెంటనే వేల్ఫేర్ బోర్డుకు జమ చేసి సంక్షేమ పథకాలు యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా కోశాధికారి, ముత్యాలు, కార్మికులు రమేష్, మురాషా సాబ్, రఫీ, మహబూబ్ బాషా, ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - గోరంట్ల రూరల్

ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవటమే గడపగడపకు మన ప్రభుత్వం ప్రధాన ధ్యేయమనిపెనుగొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం గోరంట్ల మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజాసంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అనితా వెంకటరమణ, ఎంపీటీసీ సునంద జయరామిరెడ్డి, జెడ్పీటీసీ పాలే జయరాం నాయక్, ఆగ్రోస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి తదితరులతో పాటు నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనుకొండలో టిడిపి జెండా ఎగురవేస్తాం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ

ప్రజాశక్తి -పెనుకొండ

టీడీపీ లో ఎవరికి టికెట్ వచ్చిన అందరూ కలసి కట్టుగా పనిచేసి పెనుకొండలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ టికెట్ కోసం నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నామన్నారు. టికెట్ రాని వాళ్ళు పార్టీ మారుతారని ప్రచారం చేస్తున్నారని ఇది అసత్యమని అన్నారు. ఎవరికి టికెట్ వచ్చిన అందరూ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామని తెలిపారు. వైసిపి హయాంలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిందన్నారు. టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అన్నారు.

జీవన నైపుణ్యాలపై శిక్షణ

కదిరి అర్బన్ : పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు 30 రోజులు పాటు లైఫ్ స్కిల్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. యువతలో జీవన నైపుణ్యాలను పెంపొందించడం, ఇంగ్లీష్ భాష పై పట్టు కోసం బెంగళూరు ఇన్ఫోసిస్ సంస్థ కు చెందిన ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపల్ నారాయణ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి లైఫ్ కోచ్ గా బాలాజీ నాయక్ వ్యవహరించారు. మంగళవారం శిక్షణ ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ 30 రోజులు శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మడకశిర : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమనిఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రధాన లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఛైర్‌పర్సన్ కుమారుడు జయరాజు, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ రావు, తహశీల్దార్ ముషార్ వలితో పాటు సంబంధిత అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో తరగతి నాయకుల ఎన్నిక

కదిరి టౌన్ : కదిరి పట్టణం బేరిపల్లిలోని జైన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులు తరగతి నాయకులును ఎంచుకొన్నారు. ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల హెచ్ఎం జయగుప్త నాయకత్వ లక్షణాలను విద్యార్థులకు పాఠశాల దశ నుండే అలవర్చడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఒ సాగర్‌భట్, ట్రస్టీలు శ్రీనివాసులు, ఆనంద్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం

సోమందేపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మనోహర్ రెడ్డి, సూపర్‌వైజర్ రవీంద్ర, నారాయణమ్మ, శిరీష, చిట్టెమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఐనోద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో సిహెచ్ఓ రామచంద్రారెడ్డి, పిహెచ్ఎన్ భారతి, సూపర్వైజర్లు సుధాకర్, రెడ్డమ్మ, ఎల్‌టి శంకర, హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మినీ మేనిఫెస్టోతో అన్ని వర్గాలకూ ఉపయోగం

పుట్టపర్తి అర్బన్ : చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఐదవ వార్డు లో ఇంటింటికి తిరిగి 2024 ఎన్నికలలో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ జయప్రకాష్, నాయకులు గంగాధర్, సాకే సుధాకర్, కృష్ణ, శ్రీరాములు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కెజిబివికి ఆర్వో ప్లాంట్ వితరణ

గుడిబండ : మండల పరిధిలోని కరికెర గ్రామంలో కెజిబివికి దాతలు ఆర్వోప్లాంట్‌ను వితరణ చేశారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎస్ఓ నాగరత్నమ్మ, పాఠశాల సిబ్బంది సాహితీ గగన్ మహల్ సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన హైదరాబాదులో ఉన్న సుంకు బాలచంద్ర అభయ ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకెళ్లారు.ద ఈంతో వారు ఆ పాఠశాలకు 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్‌ను మంజూరు చేశారు. ఈ ప్లాంట్‌ను సుంకు ఫౌండర్ అభయ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళవారం ప్రారంభించారు. అడిగిన వెంటనే ప్లాంటును పాఠశాలకు వితరణ చేసి నీరు అందించిన ఫౌండర్లకు ఎస్ఓ నాగరత్నమ్మ, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం

ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్



ఆందోళనలో సిఐటియు నాయకులు, పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘంలోని పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్ హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కమిషనర్ కార్యాలయం ముందు దర్నా చేపట్టి, కమిషనర్ ప్రమోద్ కుమార్‌కు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్, సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతు పారిశుధ్య కార్మికులతో ప్రభుత్వం గొడ్డు చాకిరి చేయిస్తోందన్నారు. ఆప్కాస్ వ్యవస్థ ద్వారా 60 ఏళ్లు నిండిన కార్మికులను బలవంతంగా తొలగించారన్నారు. వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వకుండా అనేక మున్సిపాలిటీ కార్మికుల కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమ్మెకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లికార్జున, ఆనంద్, మంజునాథ్, నారాయణ, చంద్ర, నాగేంద్ర, రామాంజి, శివకుమార్, గురునాథ్, రామచంద్ర, కృష్ణమూర్తి, ఓబులమ్మ, శోభమ్మ, సుబ్బలమ్మ, లక్ష్మమ్మ, కవితమ్మ, క్లాప్ ఆటో డ్రైవర్లు అనిల్, కిషోర్, ప్రభాకర్‌తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఆర్టీసీ కార్మికుల సంక్షేమమే ఎంప్లాయిస్ యూనియన్ లక్ష్యమని డిపో సీనియర్ నాయకులు శ్రీరాములు, జీపీ రెడ్డి, ఏడీసీ మల్లికార్జున, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కేబీ నాగార్జునరెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. యూనియన్ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రీజనల్ నాయకులు ఎన్ నరసింహులు, బి.నరసింహులు, డిపో గ్యారేజ్ కార్యదర్శులు ముస్తఫా, మల్లికార్జున, సిస్టమ్ సూపర్‌వైజర్ సుధాకర్, మహిళా నాయకురాలు అరుణమ్మ, అనసూయమ్మ, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం ఆవరణముందు మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు రంగనాథ్, రఫీక్, రీజినల్‌సభ్యులు సిద్ధగంగప్ప, బివి. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌తో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్


వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే విద్యుత్ ప్రత్యేక అదాలత్ లక్ష్యమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపి, చైర్మన్ రామ్మోహనరావు, టెక్నికల్ సభ్యులు అంజని కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని బత్తలపల్లి రోడు వద్ద ఉన్న విద్యుత్‌సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే సేవలోపాలను సత్వరమే పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేకూర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో వైసిపి సీనియర్ నాయకుడు మృతి

నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి బత్తలపల్లి

మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఎంసి. నరసింహారెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ధర్మవరం, తాడిపత్రి, పెనుకొండ, అనంతపురం ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ, అనంత వెంకటరామిరెడ్డి తదితరులు గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. నరసింహారెడ్డితో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ కోటి సుధ, నాయకులు ఆగ్రహారం ఓబిరెడ్డి గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, గుర్రం శ్రీనివాసరెడ్డి, జగ్గిన జయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య. జయరామిరెడ్డి, తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వరరెడ్డితో పాటు టీడీపీ నాయకులు గోనుగుంట్ల విజయ్ కుమార్, కరణం సూర్యప్రకారావు, సురేంద్రరాయుడు శ్రీనివాసులు, సీపీఐ నాయకులు కమతం కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.


మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

గర్భిణులకు పౌష్టికాహారం అవసరం

రొద్దం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వైద్యాధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా 70 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ



సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

ధర్మవరం టౌన్ : నారాలోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా మంగళవారం పట్టణంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున సంఘీభావ ర్యాలీ చేపట్టారు. ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మారుతిరాఘవేంద్రస్వామి కళ్యాణమండపం నుంచి గాంధీనగర్, ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా సంఘీభావ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... నారాలోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల విజయ్కుమార్, మాజీ జడ్పీచైర్మన్ ఓబిరెడ్డి, కమతం కామటయ్య, చింతలపల్లిమహేష్ చౌదరి, ఎల్ నరేంద్రచౌదరి, కుణుతూరు వేణుగోపాల్ రెడ్డి, ఫణికుమార్, పరిసేసుధాకర్, జమీర్ అహ్మద్,నాగురుస్సేన్, పురుషోత్తంగౌడ్, గోసల శ్రీరాములు, రాంపురం శీన, గంగారపురవి, ఓంకార్, మరసహరి, గొట్లూరు శ్రీనివాసులు, అంబటిసనత్, భీమినేనిప్రసాద్, కేశగాళ్ల శ్రీనివాసులు, బొట్టు కిష్ట, పోతుకుంటలక్ష్మన్న, విజయసారథి. జంగంనరసింహులు, అశోక్ వాల్మీకి, కరెంట్ ఆది, తోటవాసుదేవ, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మద్దతుగా మండల పరిధిలోని మహ్మదాబాద్ క్రాస్ గ్రామంలో మంగళవారం సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, సోము కోటి ఆదినారాయణ,మండల కన్వీనర్ జయచంద్ర, బోయపల్లి శివారెడ్డి,నిజాం ,మండోజి ఆరిఫ్ ఖాన్, షబ్బీర్ భాష,ఓబుల్ రెడ్డి, కంచి సురేష్, అంజినప్ప ,పీట్ల సుధాకర్ ,సౌదీ నాగరాజు, అబ్బులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. రాత్రింబవళ్ళు పాదయాత్ర చేసి 153 రోజుల్లోనే 50శాతం లక్ష్యానికి చేరుకోవడం లోకేశ్ బాబు పట్టుదల, కార్యదీక్షకు నిదర్శనమన్నారు. యువగళం జనగళంతో వైసిపి కొట్టుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో ఆమడగూరు, నల్లమాడ, ఓడిచెరువు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు.


గోరంట్ల రూరల్ : నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి స్థానిక నాయకుల సంఘీభావ పాదయాత్రను మంగళవారం నిర్వహించారు. మండల పరిధిలోని బూడిదగడ్డ పల్లి శిరిడి సాయిబాబా ఆలయం నుండి గుమ్మయ్య గారి పల్లి కూడలి వరకు నిర్వహించిన ఈ పాదయాత్రలో అధికసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బికె పార్థసారధి అల్లుడు శశిభూషణ్, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌తో పాటు నాయకులు దేవా నరసింహప్ప, అశ్వర్థరెడ్డి, అజంతుల్లా బెల్లాల చెరువు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ కార్యాలయం నందు చర్చా వేదిక ను ఏర్పాటు చేశారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవ నాయుడు చంద్రమౌళి, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు,, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు మద్దతుగా లేపాక్షిలో టిడిపి నాయకులు మంగళవారం సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయప్ప, ఆనంద్ కుమార్, అంబికా లక్ష్మి నారాయణ, రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు

అమరాపురం : వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రాభివృద్ధి శూన్యమని టిడిపి మడకశిర నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి విమర్శించారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా మండల పరిధిలోని వీరపసముద్రం నుండి తహశీల్దార్ కార్యాలయం వదరకు పది కిలోమీటర్ల మేర మంగళవారం నిర్వహించిన పాదయాత్రతో గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని గాలికి వదిలేసిందన్నారు. టిడిపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈసందర్భంగా మండలంలోని అమరాపురం, వీరప్ప సముద్రం వీరాపురం, తమ్మడేపల్లి తదితర గ్రామాల నుంచి దాదాపు 80 కుటుంబాలు వైసిపి నుంచి టిడిపిలోకి చేరాయి. వారికి గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నాయకులు నరసింహమూర్తి, మద్దనకుంటప్ప, గణేష్, లక్ష్మీనారాయణ, దాసిరెడ్డి, మనోహర్, దుర్గేష్, మంజునాథ్, సర్పంచులు ధనుంజయ, లోకేష్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్పతో పాటు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి


ఫిర్యాదు చేస్తున్న దీపిక, వాలంటీర్లు

హిందూపురం : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన నిరాధర ఆరోపణలను వైసిపి సమన్వయ కర్త దీపిక తీవ్రంగా ఖండించారు. పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం వలంటీర్లు చేపట్టిన ర్యాలీకు సంఘీభావంగా వైసిపి సమన్వయకర్త దీపిక వేణురెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ చేరుకుని సిఐ ఈరన్నకు పవన్ కళ్యాణ్ పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నాయకులు కొల్లకుంట ఆనంద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, మున్సిపల్ కౌన్సిలర్లు మారుతి రెడ్డి, శివ, ఆసీఫుల్లా, షాజియా, రామచంద్ర, నాగేంద్రబాబు, మల్లికార్జున రోషన్ అలి, నాయకులు నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, సీపీసీ సాదిక్, హుమయున్‌తో పాటు పెద్ద ఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు.

వారాహి యాత్ర పిచ్చోడి చేతిలో రాయి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర పిచ్చోడి చేతిలో రాయిల మారిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగ ఖండించిన ఆమె తాము వాలంటీర్లకు అండగా ఉంటామన్నారు. పవన్‌కళ్యాణ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బత్తలపల్లి : పవన్ కళ్యాణ్‌ను వ్యతిరేకంగా వాలంటీర్లు, వైసిపి నాయకులు నినాదాలు చేశారు. వాలంటీర్లకు పవన్ కళ్యాణ్ తక్షణం బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారాహి యాత్రను అడ్డుకుని నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. వాలంటీర్ల నిరసనలో ఎంపీపీ త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొని పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఓబుల దేవర చెరువు మండల వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక వైయస్సార్ సర్ సర్కిల్ నుండి కదిరి హిందూపురం రహదారిలో నిరసన కార్యక్రమం చేపట్టి పవన్ కళ్యాణ్‌కు నినాదాలు చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కోళ్లకృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, మైనార్టీ నాయకులు షామీర్‌బాషా, జానీబాషా, వాలంటీర్లు పాల్గొన్నారు.

లేపాక్షి : వాలంటీర్లపై జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు వాలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పవన్‌కళ్యాణ్‌పై వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వాలంటీర్ల నిరసనను వైసిపి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మద్దతు తెలిపారు.

రొద్దం : పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని మండలంలోని వాలంటీర్లు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మండలకేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సచివాలయ ఇన్‌ఛార్జి రవిశేఖర్, పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

చిలమత్తూరు : జనసేన పార్టీ అదినేత పవన్ కళ్యాణ్ పై చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో వాలంటీర్లు ఫిర్యాదు చేశారు. ఎంపిపి పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో వాలెంటీర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ల యూనియన్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి పురుషోత్తమరెడ్డి రెడ్డి, వైసిపి నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : వాలంటీర్లపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మండల కేంద్రంలో వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, మల్లాగుండ్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. ఈసందరంగా వారు స్థానిక పోలీస్ స్టేషన్లో పవన్ కళ్యాణ్ పై ఫిర్యాదు చేశారు,

గోరంట్ల : వాలంటీర్లపై అనుచిత వాఖ్యలు చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను పట్టణంలో గ్రామ వాలంటీర్లు మంగళవారం దహనం చేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ పై చర్యలు తీసుకోవాలని సిఐ సుబ్బరాయుడుకు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ ఆత్మహత్య

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు ఎస్సీ కాలనీకు చెందిన మహిళ మంగళవారం ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు... కాలనీకి చెందిన ముత్యాలప్ప కుమార్తె కృష్ణవేణి (26)ని రామగిరి మండలం కొత్త గాది కుంట గ్రామానికి చెందిన చిన్నికృష్ణకు ఇచ్చి గత నెల 14వ తేదీన వివాహం చేశారు. ఆషాడమాసం రావడంతో కృష్ణవేణి తన పుట్టిల్లు అయిన వెంగళమ్మ చెరువుకు వచ్చింది. ఆమె భర్త ఇటీవల వెంగళమ్మ చెరువుకు రావడంతో ఇరువురు సోమవారం రాత్రి గొడవపడ్డారు. అదే రాత్రి తెల్లవారుజామున మనస్థాపానికి గురైన కృష్ణవేణి ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ తెలిపారు.

గుప్తనిధుల వేటగాళ్లు అరెస్టు

తనకల్లు : మండల పరిధిలోని చెక్క వారి పల్లి వద్ద మంగళవారం గుప్తనిధుల తవ్వకానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాంభూపాల్ యాదవ్ తెలిపారు. చెక్క వారి పల్లి, రాచినేపల్లికివెళ్లే కాలిబాటవద్ద ఉన్న ఈశ్వరయ్య పొలం వద్ద నింది తులను అరెస్టు చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి వారిని అరెస్టు చేసి విచారించగా వారి వద్ద ఒక డిటెక్టర్, ఇండికేటర్, లోకేటర్, యాంటిన్నా, బ్యాలెన్సింగ్ డివైజ్ స్కానర్, ఒక కారు, ఒక మోటార్ సైకల్, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల్లో మరో ఇద్దరు పరారయ్యారన్నారు.

'కెఎస్‌ఆర్ కంప్యూటర్స్' పై చర్యలకు డిమాండ్

కదిరి టౌన్: అక్రమాలకు పాల్పడుతున్న కెఎస్ఆర్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ నాయకులు అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాయలసీమ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి పట్టణంలో కాలేజ్ సర్కిల్లో ఉన్న కెఎస్ఆర్ కంప్యూటర్స్ యాజమాన్యం విద్యార్థులకు దొంగ సర్టిఫికెట్లు విక్రయిస్తోందనిఆరోపించారు. కంప్యూటర్ కోర్సుల పేరుతో ఈ చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు

రొళ్ల : తూకాల్లో మోసాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్ శివశంకర్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనంలో హిందూపురం మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఆధ్వర్యంలో రొళ్ల మండల వ్యాప్తంగా దుకాణాల్లో వాడే తూనికల రాళ్లను పరిశీలించి ముద్రలు వేశారు. అనంతరం శివశంకర్ మాట్లాడుతూ తూనికలను కొలతలను ఉపయోగించే ప్రతి ఒక్కరూ మోసాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. తూకాల్లో మోసాలకు పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

మాతాశిశు మరణాలపై సమీక్ష

పుట్టపర్తి రూరల్: మాతా శిశు మరణాలపై జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సమీక్ష సమావేశాన్నిమంగళవారం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఎస్‌వి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతాశిశుమరణాలను వందశాతం తగ్గించాలన్నారు. జిల్లాలో ఒక మాత, 5 శిశు మరణాలు జరిగాయన్నారు. వాటి లోపాలను వెతికి సరి చేసు కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిసిహెచ్ఎస్. డాక్టర్.తిపేంద్ర నాయక్, డాక్టర్ శ్రీ నజీర్‌తో పాటు వైద్యులు పద్మలత, చెన్నారెడ్డి, ఆరు పిహెచ్‌సిల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాబ్ వస్తువుల కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లాలోని41 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల ల్యాబ్ పరీక్షలు చేయుటకు ల్యాబ్ కు సంభదించిన ల్యాబ్ కారకాలు కొనుగోలు చేసేందుకు షీల్డ్ టెండర్ ఆహ్వానిస్తున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ కారకాలు టెండర్ లో పాల్గొన దలచినవారు పది వేల రూపాయలు జిల్లా మెడికల్ మరియు హెల్త్ ఆఫీస్ శ్రీ సత్య జిల్లా వారి పేరిట బ్యాంకు డ్రాఫ్ట్ చెల్లించి టెండర్ డాక్యుమెంట్‌ను ఈనెల 18లోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో పొందాలన్నారు. 18న సాయంత్రం 5 గంటలలోపు టెండర్ వేయాలన్నారు.

టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శిగా గురుమూర్తి

రొళ్ల: టిడిపి ఆవిర్భావం నుండి క్రియాశీలకంగా పనిచేస్తున్న రొళ్ల మండలం హెచ్‌డి హళ్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గురుమూర్తిని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు వెలువడ్డాయి. తనకు ఈ పదవి రావటానికి కృషి చేసిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుల్లు గుండుమల తిప్పేస్వామికి నియోజకవర్గంలో ఉన్న సీనియర్ నాయకులకు,5 మండలాల పార్టీ నాయకులకు గురుమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

నేరాలకు పాల్పడే వారిని ఉపేక్షించం

ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలో ఎలాంటి సంఘ విద్రోహ కార్యక్రమాలకు పాల్పడిన వారిని సహించేది లేదని అలాంటి వారికి జిల్లా బహిష్కరణ తప్పదని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని హిందూపురం రూరల్ మండలం, మిట్టమీద పల్లి గ్రామానికి చెందిన ఏ.సిద్ధారెడ్డిని 6నెలల పాటు జిల్లా బహిష్కరణ చేస్తూ జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. హిందూపురం రూరల్ మండలం మిట్టమీదిపల్లి గ్రామానికి చెందిన ఏ.సిద్ధారెడ్డి తరచూ అక్రమ మద్యాన్ని నిలువ చేసి అమ్ముతూ ఉండగా 6 నెలల వ్యవధిలో అతనిపై 3 ఎన్‌డిపిఎల్ కేసులను జిల్లా సెబ్ పోలీసులు నమోదు చేశారన్నారు. సిద్ధారెడ్డిపై ఉన్న కేసుల తీవ్రత దృష్ట్యా అతనిని జిల్లా బహిష్కరణ చేయాలని కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఎండిపియల్ కేసులలో మొట్టమొదటి సారిగా నిందితుడిని 6 నెలలు పాటు జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి. గాండ్లపెంట

ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. మండల పరిధిలోని సోమయాజులపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందలేదని మాట వినిపించకూడదన్నారు. అర్హులైన వారందరికీ 100 శాతం సంక్షేమ ఫలాలు అందించాలని ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని కట్టారుపల్లి శ్రీయోగి వేమన సమాధిని కలెక్టర్ అరుణ్ బాబు సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్‌కు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో రాఘవేంద్ర, తహశీల్దార్ హమీద్‌బాషా, ఎంపీడీవో యాదవేంద్ర, వీఆర్వో అమానుల్లాతో పాటు ఎంపిపి జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునిస్వామి, తహశీల్దార్ దాసరి రమేష్, ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సారక్క నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.


ధ్రువ పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్